
నెల్లూరు ఎమ్మెల్యే కారు ముందు.. వెనుక ఆయన అనుచరులు.


ఆనం రమణారెడ్డి అనుచరునిపై నెల్లూరు ఎమ్మెల్యే అనుచరుల దౌర్జన్యం.


తలకు గాయమై క్రిందపడిపోయిన మా టివి విలేకరి వంశీ.


దెబ్బలు తిని సొమ్మసిల్లిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ ఇస్మాయిల్.


కర్ర చేతబట్టి కదనరంగంలో నెల్లూరు ఎమ్మెల్యే

# నగరంలో గందరగోళం

## ఈశాన్య నైరుతి ప్రహరీలకు 'సమస్థితి' ఆవశ్యకం!

*ఎన్.అరుణావతి సికింద్రాబాద్*

* *ఇంటి ప్లాను, పరిసరాల ఫోటోలు పంపిస్తున్నాను. ప్రహరీలు కరెక్టేనా?*

ప్రహరీ నిర్మాణాలు నలువైపులా వంపు త్రిప్పినారు. ఇది అసమస్థితి దోషం కనీసం లోపల వైపునన్నా సమకోణ స్థితిని పాటించవలసింది. అపఖ్యాతి, పుత్రుల విషాదం, అనారోగ్యం, మానసిక వత్తిడులు చుట్టు ముడతాయి. అందువల్ల ప్రహరీలు సరి చేసుకోండి.

*డా॥గోపీనాథ్ చెన్నై*

* *నవగ్రహాల ప్రభావం మనుషులపై వుందా? వాస్తు శాస్త్రం దీన్ని సమర్థిస్తుందా?*

గ్రహ ప్రభావం సమస్త భూగోళంపై వుంది. పౌర్ణమి చంద్రుడి ప్రభావం సముద్రంపై పడి ఆ రోజు సముద్రుడు అల్లకల్లోలం కావడం లేదా?

*డి.కమలమ్మ కావలి*

* *'ముంగిట' తులసికోట వుంది. పెరట్లో 'శ్వేతార్క' పూజలందుకొం టోంది?*

ముంగిట తులసిని పెరట్లో వుంచి, పెరటి తెల్ల జిల్లేడును ఇంటి ఆవరణ నుంచి కాంపౌండు ఆవల ఫెన్సింగ్‌లోకి మార్చండి!


**వాస్తు సందేహాలు - సమాధానాలు**

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 0861 - 2338159
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.


*ఎ.ప్రకాశరావు సూళ్లూరుపేట*

* *బయట నైరుతిలో మెట్లు తప్పు కానవుడు, లోపల నైరుతిలో మెట్లు తప్పెలా అవుతాయి?*

బయట నైరుతిలో 'బీమ్' వుంటుంది. పైగా హద్దు గోడలుండవు. లోపల అంతర్మెట్లు అవుతాయి, హద్దులుంటాయి. నైరుతి 'గొయ్యి' అవుతుంది. అంచేత నిషిద్ధం.

*ఎన్.జానకీరామ్ చిత్తూరు*

* *తూర్పు హద్దు నిర్మాణాల ప్రభావం ఎట్లా వుంటుంది?*

కుమారుల నిష్ప్రయోజకత్వం, యజమాని బలహీనత, కుమార్తెల వివాహ సమస్య పీడిస్తాయి.

*షేక్ రజాముల్లా కావలి*

* *మా యింట్లోకి వీధిలోంచి మా వాళ్లే నడుస్తారు. అయినా వీధి పోటేనా?*

ప్లాను చూసిన తర్వాత అది తూర్పు ఆగ్నేయం నడక అవుతుంది. అంచేత వీధిపోటే.

*కె.సత్యనారాయణ విజయవాడ*

* *డబ్బు పుష్కలంగా వుంది. అయినా అన్నీ సమస్యలే. ఇంటి ప్లాను పంపిస్తున్నాను.*

మీరు వాయువ్యంలోని సెప్టిక్ ట్యాంక్‌ను వెంటనే పూడ్చివేయండి. పశ్చిమ నైరుతి ద్వారాన్ని తొలగించండి. సమస్యలు


నెల్లూరు మూడవ నగర ఎస్‌ఐ చొక్కా పట్టుకొని లాగుతున్న రాపూరు ఎమ్మెల్యే రామనారాయణరెడ్డి.


దెబ్బలుతిన్న విలేకరికి చేయూతనందివ్వక తాపీగా నడిచి వస్తున్న నెల్లూరు ఎమ్మెల్యే


విలేకరులపై దాడిని ఏసి సెంటర్‌లో కలెక్టర్‌కు కెమెరా ద్వారా చూపుతున్న వీడియో గ్రాఫర్.


నెల్లూరులో ఎపియుడబ్ల్యుజె నేతృత్వాన జర్నలిస్టుల ర్యాలీ.



## ఇష్టంలేని ఎంపిక

మొదటి పేజీ తరువాత

కమిటీ ఛైర్మన్ పదవితో సంతృప్తి చెంద వలసి వస్తున్నదిప్పుడు.

ఈ మాత్రం గెలుపు కోసం వివేకానందరెడ్డి పడిన పాట్లు అన్నీ ఇన్నీ కావు. స్వతంత్రుల మద్దతు లేకుంటే కొంప మునుగుతుందన్న విషయం స్పష్టం కాగానే, ఎవరినైతే తాను టిక్కెట్ల పంపకం నాడు వద్దు పొమ్మని చీదరించుకున్నాడో, వారి ఇళ్లకే వెళ్లి కాళ్లు పట్టుకోవలసి వచ్చింది. మొదట రంగనాయకులపేటకు చెందిన మునాఫ్‌కు వల విసిరారు. ఆనం వారికి వీర భక్తుడైన హాజీ మహ్మద్ హైదర్ ఆశీర్వాదంతో నిలబడిన తిరుగుబాటు అభ్యర్థి మునాఫ్. హైదర్‌తో ఆనం కుటుంబ అనుబంధాన్ని కలక వేయగానే పని సులభంగా జరిగిపోయింది. కామాటివీధికి చెందిన పెంచల నరసింహులు కూడా ఆనం అనుచరుడే. టిక్కెట్ ఇవ్వలేదని అలిగి తిరగబడ్డాడు. తానిప్పుడు మళ్లీ అనుచరుడిగా అవతారం ఎత్తాలంటే తనకైన ఎన్నికల ఖర్చు ముట్ట చెప్పాలని షరతు పెట్టాడట అతను. విధిలేక ఆ మొత్తం చెల్లించి మరీ తమ వద్దకు రప్పించుకున్నారు. భక్తవత్సలనగర్‌కు చెందిన మేకల నరేంద్రరెడ్డి విషయానికి వచ్చేసరికి అందరికీ గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లైంది. నరేంద్ర, సివి శేషారెడ్డి మనిషి. ఆ నెపంతోనే అతడు గెలిచే అవకాశాలు పుష్కలంగా కన్పిస్తున్నా టిక్కెట్ ఇచ్చేది లేదు పొమ్మని తిరస్కారంగా మాట్లాడాడు ఆదాల ప్రభాకరరెడ్డి. పోలింగ్‌కు ఒక రోజు ముందు అతడిపై ప్రభాకరరెడ్డి అనుచరులు దాడిచేసి, కొట్టారు. ఈ దాడి ఎన్నికలలో కలిసి వచ్చేది కాబట్టి, తన్నులు తిన్నా గమ్మున వుండిపోయాడు నరేంద్ర. ఆ సద్దుమణిగాక ప్రతీకారం తీర్చుకోకుండా వుండే మనస్తత్వం కాదు. అంతగా ఆవేశకావేశాలు పెరిగిన వ్యక్తి వద్దకు వెళ్లి, సహాయం చేబిరించడం కంటే అవమానం మరొకటి వుండదు. కానీ, మేయర్ పోటీ పరువు పోతుందనే భయంతో అతడికి ఋణమో పణమో ముట్టచెప్పి మరీ అక్కున చేర్చుకున్నారు. ఎటూ కాంగ్రెస్‌కు ఓటు చేయాలి కాబట్టి, పూరకే వేసే కంటే ఎన్నికల ఖర్చులో కొంత గిట్టుబాటు అయితే మంచిదే కదా అని నరేంద్ర కూడా దీనికి సరేనన్నట్లున్నాడు. జెండావీధికి చెందిన జరీనా సుల్తానాను కూడా మంచిగా మాటలు చెప్పి రాబట్టుకున్నారు. ఇక మిగిలింది సందాని బాషా ఒక్కడు. ఆయన జోలికి మాత్రం వెళ్లలేదు.

కాంగ్రెస్ కార్పొరేటర్లను, ఇట్లా దగ్గరకు తీసిన స్వతంత్రులను హైదరాబాద్‌కు తీసుక వెళ్లి, ముఖ్యమంత్రి ముందు హాజరు పరిచి, గెలిపించుకొచ్చాం సార్ అని విన్నవించి, ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్యేలు. ముఖ్యమంత్రి ముందు జరిపిన పెరేడ్‌లో ఎమ్మెల్యేలతో పాటు కేంద్రమంత్రి పనబాక కూడా పాల్గొన్నారు. దీని పుణ్యమా అని కార్పొరేటర్లకు మూడు రోజుల పాటు సెంట్రల్ కోర్టు హోటల్‌లో విడిది, గ్రీన్‌పార్క్ హోటల్‌లో పసందైన విందులు లభించాయి. మేయర్ ఎన్నిక సమయానికి మాత్రమే నెల్లూరు చేరేటట్లుగా ప్రత్యేకంగా ఒక ఓల్వో బస్సు ఏర్పాటు చేసి, అందరినీ నెల్లూరుకు తీసుక వచ్చారు. ఇదీ నెల్లూరు మేయర్ ఎన్నిక జరిగిన క్రమం.

## 22వ డివిజన్ ఓటరు మహాశయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు



స్వర్గీయ ఎన్టీరామారావు




శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు కార్పొరేషన్ 22వ డివిజన్ కార్పొరేటర్‌గా నన్ను విజయపథంలో నిలిపిన ఓటరు మహాశయులకు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నాను. మీ అండదండలున్నంత కాలం డివిజన్ అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేసుకొంటున్నాను.



సదా మీ సేవలో...

**కిలారి తిరుపతినాయుడు**

22వ డివిజన్ కార్పొరేటర్,
నెల్లూరు కార్పొరేషన్

## స్వదేశాగమన శుభాకాంక్షలు

4నెలల పాటూ బ్రిటన్ (U.K.) దేశాలలో
వివిధ ప్రాంతాల్లో పర్యటించి
తే॥2.10.2005న నెల్లూరుకు చేరుకుంటున్న


**మా డాడి శ్రీ కె.ఎస్.రావు** గారికి

మా ఆత్మీయ శుభాకాంక్షలు....



డా॥కె.సుధాభారతి, London, U.K.
డా॥ కె.సుమాలిని, Malaysia
కె.సువర్ధన్, Software Eng., U.S.A
డా॥కె.సులక్ష్మి, U.S.A
కె.సుకీర్తి, (B.Tech.,)
కె.సువీన్, U.S.A
కె.సుదీప్తి, (BDS)
కె.సురేన్, U.S.A

**కె.సువంత్ కళ్యాణ్ నాయుడు** M.C.A
Managing Partner
SRI VEN PROPERTIES, Nellore.



**కె.ఎస్.రావు**

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.